

రైతు సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం ...కాంగ్రెస్ నేత పువ్వాళ్ల

keratam.in www.digital.keratam.in

కెరటం

డిజిటల్ విప్లవం

బుధవారం, 23 నవంబర్ 2022 పేజీలు : 08

## ఎఫ్ఆర్ఓ మృతిపై

# సీఎం కేసీఆర్ సీరియస్

### బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీకి ఆదేశం



- ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు హత్యపై
- ముఖ్యమంత్రి కేసీఆర్ సీరియస్
- ఎఫ్ ఆర్ ఓ మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి , విచారం
- హత్యకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు
- తీసుకోవాలని డీజీపీ కి ఆదేశం
- రూ. 50 లక్షల ఎక్స్ గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం
- ప్రభుత్వ ఉద్యోగుల పై దాడుల సహించం
- అధికార లాంఛనాలతో శ్రీనివాస్ అంత్యక్రియలు జరపాలని సీఎం ఆదేశం

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో, గుత్తికోయల దాడిలో మరణించిన ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస రావు మరణం పట్ల ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు తీవ్ర దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి సిఎం తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. దోషులకు కఠినంగా శిక్షలు పడేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిజిపి మహేందర్ రెడ్డి ని సిఎం ఆదేశించారు. మరణించిన ఎఫ్ ఆర్ వో కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియాను సిఎం ప్రకటించారు. దాడిలో మరణించిన శ్రీనివాసరావు డ్యూటీలో వుంటే ఏవిధంగానైతే నిబంధనల ప్రకారం జీతభత్యాలు అందుతాయో అవే నిబంధనల ప్రకారం ఆయన కుటుంబానికి పూర్తి వేతనాన్ని అందించాలని, రిటైర్ మెంట్ వయస్సువరకు వారి కుటుంబ సభ్యులకు ఈ వేతనం అందచేసేలా చర్యలు తీసుకోవాలని సిఎం అధికారులను ఆదేశించారు. కారుణ్య నియామకం కింద కుటుంబ సభ్యుల్లో అర్హులైన వారికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సిఎం ఆదేశించారు . ఎఫ్ ఆర్ వో పార్థివ దేహానికి ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని సిఎస్ సోమేశ్ కుమార్ ను సిఎం ఆదేశించారు. అటవీశాఖ మంత్రి అల్లోల్ల ఇంద్రకరణ్ రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ లు ఎఫ్ ఆర్ వో అంత్యక్రియల్లో పాల్గొని సంబంధిత ఏర్పాట్లు దగ్గరుండి చూసుకోవాలని సిఎం కెసిఆర్ ఆదేశించారు. విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల పై దాడులను ఏమాత్రం సహించబోమని సిఎం స్పష్టం చేశారు. దోషులను కఠినంగా శిక్షిస్తామన్నారు. ప్రభుత్వోద్యోగులకు ప్రభుత్వం అండగా వుంటుందని ఎలాంటి జంకు లేకుండా తమ విధిని నిర్వర్తించాలని,ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ భరోసా ఇచ్చారు.

## పాస్టర్స్ సదస్సుకు హాజరైన మేయర్, మంత్రి పి.ఎ.కిరణ్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



ఖమ్మం నగరంలో ఖానాపురం ఎం.ఎస్ ఫంక్షన్ హాల్ లో ఎస్.ఎస్.బి.ఎం జిల్లా అధ్యక్షులు మంద సంజీవరావు అధ్యక్షతన మహాసేన పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దైవ జనుల సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా నగర మేయర్ పూనకొల్లు నీరజ, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వ్యక్తిగత పి.ఎ.కిరణ్ పాల్గొని మాట్లాడారు. క్రిస్టియన్ సోదరులకు ఎల్లవేళలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సహాయ సహకారాలు, అండదండలు ఉంటాయని, పాస్టర్ల ఐక్యమత్యమే మహాబలమని, ఎవరు ఏ ఫెలోషిప్ లో ఉన్న అందరూ కలిసికట్టుగా ఉండి మీకు రావాల్సిన రాయితులను ప్రభుత్వాల నుండి పొందాలని సూచించారు. దైవజనులు, ప్రభు బిడ్డలు ఏసుక్రీస్తు ప్రభువు చూపించిన మార్గంలో నడుస్తూ నలుగురికి సహాయం చేస్తూ ఆదర్శంగా, మార్గదర్శకంగా నిలవాలని కోరారు. అనంతరం ప్రసంగికులు మంద తిమోతి మాట్లాడుతూ ప్రభువైన ఏసుక్రీస్తు అబ్రహం కుమారుడిగా మానవజాతిని ఆశీర్వదించడానకై భూమిపై జన్మించాడని, మన పాపములను మోసి పవిత్రులుగా తీర్చిదిద్ది తన రెక్కలు చాటున కాపాడుకుంటూ వస్తున్న మహిమగల ప్రభువని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో యం యస్ డేవిడ్ రాజ్, పగిడిపల్లి రవికిరణ్ , జీవరత్నం, ఇమ్మానుయేలు, లాజర్, జోసెఫ్ నాయక్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహాసేన ఖమ్మం నియోజకవర్గం అధ్యక్షులు పసలపూడి.రమేష్, ఖమ్మం జిల్లా బీసీ అధ్యక్షులు అంగడాల. అనిల్ యాదవ్, మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజీవరావు మాట్లాడుతూ సేవకులకు ప్రోత్సాహక కానుకలు డబల్ బెడ్రూమ్స్, హెల్త్ కార్డ్, మందిరముల గౌరవేతనము, అభివృద్ధి కి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఘనంగా శాలువలతో సత్కరించారు.

## రైతు సంక్షేమమే

# కాంగ్రెస్ లక్ష్యం

**కూసుమంచి, నవంబర్ 22, కెరటం న్యూస్**

రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని, అందుకే రైతుల కోసం, రైతుల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పోరాటం చేస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గప్రసాద్ తెలిపారు. మంగళవారం కూసుమంచి మండల కేంద్రంలోని సీనియర్ నాయకులు ఎండీ.హాఫీజుద్దీన్ నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు హాజరై మాట్లాడారు. రైతుల కోసం, రైతుల సంక్షేమం కోసం రాహుల్ గాంధీ వరంగల్ జిల్లాలో జరిగిన రైతు గర్జనలో రైతు డిక్లరేషన్ ప్రకటించారని తెలిపారు. ఆ ఢిక్లరేషన్ రైతులకు మేలు చేస్తుందన్నారు. కానీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక పథకాలను తీసుకోస్తుందని అన్నారు. రైతుల కోసం కాంగ్రెస్ విరామం లేని పోరాటం చేస్తుందన్నారు. ఇటీవలే రైతు సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ పీసీసీ, సీఎల్పీ నేతలతో పాటు కాంగ్రెస్ ముఖ్య నాయకత్వం ప్రభుత్వ సీఎస్ కు వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక ప్రభుత్వం పై ,ప్రజా సమస్యల పరిష్కారానికై కాంగ్రెస్ పార్టీ నవంబర్ 24-30,డిసెంబర్ 5.తేదీల్లో నిరసన కార్యక్రమాలను చేపట్టబోతుందని, వాటిని కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయవంతం చేయాలని కోరారు. ధరణి పోర్టల్,రుణమాఫీ,పోడుభూముల సమస్యలు,రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై నిరసన కార్యక్రమాలు. రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ ద్వారా వందలాధి మంది నిరుపేద రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పాస్ పుస్తకాల కోసం రోజుల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టు ప్రదక్షణలు చేస్తున్నారని ఆరోపించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేస్తామని ఇప్పటి వరకు ఆ ఊసేలేకుండా చేశారని అన్నారు. మరో పక్క పోడు భూముల సమస్యను పరిష్కరిస్తామని హామినిచ్చిన సీఎం కేసీఆర్, ఇప్పటి వరకు పోడు భూముల విషయం పట్టించుకోవడం లేదని, పారెస్టు అధికారులను సర్వేకు పంపించి రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. రైతాంగం చాలా సమస్యలతో సతమతమవుతున్నారని, రైతులను ఆదుకునేందుకు కాంగ్రెస్ పార్టీ వారికి అండగా ఉండాలని, వారి కోసం పోరాటం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అందుకే గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ కోసం, రైతుల కోసం పోరాట కార్యక్రమాలను చేయాలని పిలుపునిచ్చారు.

### కార్యకర్తలకు అండగా ఉంటాం: రాయల

పాలేరు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలు నిత్యం అందుబాటులో ఉంటానని, కార్యకర్తలకు అండగా ఉంటానని పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు హామినిచ్చారు. అధికార పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని, వాటిని తిప్పికొడతామని అన్నారు. కార్యకర్తలను రక్షించుకునే బాధ్యత జిల్లా నాయకులుగా మాపై ఉందని, తప్పకుండా అండగా ఉంటామని, ఈగ కూడా వాలకుండా చూసుకునే బాధ్యత మాదేనని భరోసానిచ్చారు. రాబోయే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీదే. .పాలేరు నియోజకవర్గం లో కందాల ఉపేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై ఎన్ని కేసులు పెట్టీన భయపడేది లేదు.కాంగ్రెస్ కార్యకర్తలరా మీరు ఎవరికి భయపడలిసిన అవసరం లేదని, కేంద్ర రాష్ట్రప్రభూత్వాలు అవలంభిస్తూన ప్రజా వ్యతిరేక విధానలపై పోరాడాలని పిలుపు నిచ్చారు..ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, సీనియర్ నాయకులు ఎండీ హాఫీజుద్దీన్, పెంద్ర అంజయ్య, యడవల్లి రాంరెడ్డి, దాసరి వెంకన్న, మంకెన వాసు, పాలేరు నియోజకవర్గం సేవాదాల అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ బెల్లంకొండ శరత్ గౌడ్, నేలకొండపల్లి మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, బానోతు రాములు నాయక్, ఎస్టీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంచానాయక్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు మునుగంటి రాములు, బీసీసెల్ నాయకులు తుపాకుల వెంకన్న, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, కూసుమంచి నాయకులు వడ్తియా రవి, చిన్నం సంగయ్య, కొండా శ్రీనివాస్ రావు, ఎస్ కె.మీరా, వడ్తియా శ్రీనివాస్, నాగయ్య,చందర్, రాజునాయక్, పాపారావు, భిక్షం నాయక్, సైదానాయక్, లచ్చునాయక్, నేలకొండపల్లి మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య చిన్న నాయక్, నేలకొండపల్లి మండల బీసీ సెల్ అధ్యక్షుడ గుడిబోయిన వెంకటేశ్వర్లు, నేలకొండపల్లి మండల కాంగ్రెస్ నాయకులు చిట్యాల రమేష్ సదాసపురం ఉపసర్పంచి మేళ్లచెరువు నాగేశ్వరరావు ,రిషికేష్, గట్టి కొండల వెంకన్న, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు పగిడి కత్తుల సుదర్శన్, ధనావత సంతోష్, లంజాపెల్లి వీరబాబు వీరబాబు గట్టి కొండల విజయ్, దేవపొంగు నరేందర్, గట్టిగుండ్ల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ఆర్ఓ శ్రీనివాసరావు మృతి పట్ల

# ప్రముఖుల సంతాపం

- ఫారెస్ట్ రేంజర్ సీఎం కేసీఆర్ సీరియస్, బాధ్యులపై కఠిన చర్యలకు డీజీపీకి ఆదేశం
- రూ.50లక్షలతో పాటు, ఇంట్లో ఒకరికి ఉద్యోగం, ఇంటి స్థలం అందజేస్తామని హామీ
- రూ.50లక్షల పరిహారం విడుదల చేస్తూ సీఎస్ స్పెషల్ జీఓ జారీ
- నేడు రఘునాథపాలెం మండలంలో ప్రభుత్వ లాంచనాలతో శ్రీనివాసరావు అంత్యక్రియలు
- శ్రీనివాసరావు హత్యను తీవ్రంగా ఖండించిన మంత్రి పువ్వాడ అజయ్, ఎంపీలు నామ, వద్దిరాజు, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎంపీ పొంగులేటి, జీఎస్ఆర్ ట్రస్ట్ అధినేత డా.గడల, టీఎన్జీఓస్ యూనియన్ నేత అఫ్జల్ హసన్, అటవీ అధికారుల సంఘం, తదితరులు
- అంత్యక్రియలకు హాజరుకానున్న మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, పువ్వాడ

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో, గుత్తికోయల దాడిలో మరణించిన ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస రావు మరణం పట్ల ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు తీవ్ర దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి సిఎం తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. దోషులకు కఠినంగా శిక్షలు పడేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిజిపి మహేందర్ రెడ్డి ని సిఎం ఆదేశించారు. మరణించిన ఎఫ్ ఆర్ వో కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్గ్రేషియాను సిఎం ప్రకటించారు. దాడిలో మరణించిన శ్రీనివాసరావు డ్యూటీలో వుంటే ఏవిధంగానైతే నిబంధనల ప్రకారం జీతభత్యాలు అందుతాయో అవే నిబంధనల ప్రకారం ఆయన కుటుంబానికి పూర్తి వేతనాన్ని అందించాలని, రిటైర్‌మెంట్ వయస్సువరకు వారి కుటుంబ సభ్యులకు ఈ వేతనం అందచేసేలా చర్యలు తీసుకోవాలని సిఎం అధికారులను ఆదేశించారు. కారుణ్య నియామకం కింద కుటుంబ సభ్యుల్లో అర్హులైన వారికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సిఎం ఆదేశించారు. ఎఫ్ ఆర్ వో పార్థివ దేహానికి ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని సిఎస్ సోమేశ్ కుమార్ ను సిఎం ఆదేశించారు. అటవీశాఖ మంత్రి అల్లోల్ల ఇంద్రకరణ్ రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ లు ఎఫ్ ఆర్ వో అంత్యక్రియల్లో పాల్గొని సంబంధిత ఏర్పాట్లు దగ్గరుండి చూసుకోవాలని సిఎం కెసిఆర్ ఆదేశించారు. విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల పై దాడులను ఏమాత్రం సహించబోమని సిఎం స్పష్టం చేశారు. దోషులను కఠినంగా శిక్షిస్తామన్నారు. ప్రభుత్వోద్యోగులకు ప్రభుత్వం అండగా వుంటుందని ఎలాంటి జంకు లేకుండా తమ విధిని నిర్వర్తించాలని, ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ భరోసా ఇచ్చారు. శ్రీనివాసరావు కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు.



## ఎఫ్ఆర్ఓ మృతికి ఎంపీ నామ తీవ్ర సంతాపం

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాసరావు పై గుత్తి కోయల దాడిలో ఖమ్మం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన శ్రీనివాసరావు మృతి పట్ల టీఆర్ఎస్ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామం ఎర్రబొడులో ప్లాంటేషన్ మొక్కలను నరుకుతుండగా అడ్డుకున్న ఫారెస్ట్ రేంజర్ అధికారి శ్రీనివాసరావు పై గుత్తికోయలు(వలస ఆదివాసులు) కత్తులతో దాడి చెయ్యగా తీవ్రంగా గాయపడ్డ రేంజర్ శ్రీనివాసరావు ఖమ్మంలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం బాధాకరమన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. శ్రీనివాస రావు ఆత్మకు శాంతి కలగాలని, ఆయన కుంటుబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుకున్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన శ్రీనివాసరావు కుటుంబానికి ప్రభుత్వం రూ.50 లక్షలు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఇంటి స్థలం ప్రకటించిందన్నారు. శ్రీనివాసరావు కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఎంపీ నామ అన్నారు. ఎఫ్ఆర్ఓ శ్రీనివాసరావు కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు.

## ఎంపీ రవిచంద్ర తీవ్ర దిగ్భ్రాంతి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గుత్తికోయల దాడిలో ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస రావు మృతి చెందడం పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గుత్తికోయలు అర్థం లేని ఆవేశంతో ఆయనపై దాడికి దిగి తీవ్రంగా గాయపర్చడం, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడవడం విచారకర మన్నారు.వృత్తి ధర్మం పాటిస్తూ నిబద్ధత, అంకితభావంతో పని చేస్తున్న ఒక బీసీ అధికారిపై గుత్తికోయలు దాడి చేయడం శోచనీయ మన్నారు. ఈ దారుణానికి ఒడిగట్టిన వారిని వెంటనే గుర్తించి, అరెస్టు చేయాలని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను రవిచంద్ర ఒక ప్రకటనలో కోరారు. శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు ఎంపీ రవిచంద్ర తన ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈర్లపుడిలో నేడు జరిగే అంత్యక్రియలకు హాజరుకానున్నారు. ఎఫ్ఆర్ఓ కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభత్వం అండగా ఉంటుందన్నారు. ఇప్పటికే సీఎం కేసీఆర్ అన్ని విధాలుగా ఆదుకుంటుందని ప్రకటించారని ఎంపీ వద్దిరాజు తెలిపారు.

## ఎఫ్ఆర్ఓ మృతికి ఎమ్మెల్సీ తాతామధు సంతాపం

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాసరావు పై గుత్తి కోయల దాడిలో ఖమ్మం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన శ్రీనివాసరావు మృతి పట్ల ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామం ఎర్రబొడులో ప్లాంటేషన్ మొక్కలను నరుకుతుండగా అడ్డుకున్న ఫారెస్ట్ రేంజర్ అధికారి శ్రీనివాసరావు పై గుత్తికోయలు(వలస ఆదివాసులు) కత్తులతో దాడి చెయ్యగా తీవ్రంగా గాయపడ్డ రేంజర్ శ్రీనివాసరావు ఖమ్మంలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం బాధాకరమన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. శ్రీనివాస రావు ఆత్మకు శాంతి కలగాలని, ఆయన కుంటుబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుకున్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన శ్రీనివాసరావు కుటుంబానికి ప్రభుత్వం రూ.50 లక్షలు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఇంటి స్థలం ప్రకటించిందన్నారు. శ్రీనివాసరావు కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఎమ్మెల్సీ అన్నారు.

## పట్ల మంత్రి పువ్వాడ అజయ్ తీవ్ర సంతాపం

**కెరటం న్యూస్ ఖమ్మం బ్యూరో**

ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాసరావు మృతి పట్ల మంత్రి పువ్వాడ అజయ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ప్రభుత్వ లంచనాలతో రఘునాథపాలెం మండలం ఈర్లపుడిలో శ్రీనివాసరావు అంత్యక్రియలకు మంత్రులు పువ్వాడ, ఇంద్రకరణ రెడ్డితో పాటు పలువురు ప్రభుత్వ అధికారులు హాజరుకానున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామం ఎర్రబొడులో ప్లాంటేషన్ మొక్కలను నరుకుతుండగా అడ్డుకున్న ఫారెస్ట్ రేంజర్ అధికారి శ్రీనివాసరావు పై గుత్తికోయలు(వలస ఆదివాసులు) కత్తులతో దాడి చెయ్యగా తీవ్రంగా గాయపడ్డ రేంజర్ శ్రీనివాసరావు ఖమ్మంలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం బాధాకరమన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. శ్రీనివాసరావు ఆత్మకు శాంతి కలగాలని, ఆయన కుంటుబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుకున్నారు. పోడు భూముల సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుంటే విధి నిర్వహణలో ఉన్న అధికారులపై దాడులు చేయడం సరికాదని మంత్రి పువ్వాడ అభిప్రాయ పడ్డారు. అటవీ ఆక్రమణలను సహించేది లేదని, ఆక్రమణ దారులపై చట్టపరమైన చర్యలు తీసుకుం టామని స్పష్టం చేశారు. అటవీ అధికారులు మనోస్థైర్యం కొల్పోవద్దని మంత్రి ధైర్యం చెప్పారు. దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో చోటుచేసుకోకుండా చూస్తామన్నారు.

## టీఎన్జీఓస్ సంతాపం, నేడు నిరసన

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఎఫ్ఆర్వో మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన టీఎన్జీఓస్ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శి లు ఎస్ కె అఫ్జల్ హసన్, ఆర్ వి ఎస్ సాగర్ బుధవారం ఉద్యోగులంతా నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరై నిరసన పాటించాలని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గుత్తికోయల దాడిలో ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస రావు మృతి చెందడం పట్ల వారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గుత్తికోయలు అర్థం లేని ఆవేశంతో ఆయనపై దాడికి దిగి తీవ్రంగా గాయపర్చడం, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడవడం విచారకర మన్నారు. వృత్తి ధర్మం పాటిస్తూ నిబద్ధత, అంకితభావంతో పని చేస్తున్న ఒక అధికారిపై గుత్తికోయలు దాడి చేయడం శోచనీయమని అఫ్జల్ హసన్, సాగర్ అన్నారు. ఈ దారుణానికి ఒడిగట్టిన వారిని వెంటనే గుర్తించి, అరెస్టు చేయాలని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను టీఎన్జీఓస్ యూనియన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేసారు. శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు వారు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. నేడు ఉదయం జరిగే ఎఫ్ఆర్ఓ అంత్యక్రియలకు పాల్గొనవలసినదిగా జిల్లా బాధ్యులను కోరారు. టిఎన్ జీ ఓ ఉద్యోగ సోదర సోదరీమణులు నేడు ఉదయం నల్ల బ్యాడ్జలతో విధులకు హాజరు కావాలన్నారు. నిరసన పాటించాలని పిలుపునిచ్చారు. అందుబాటులో ఉన్న వారు ఎఫ్ఆర్ఓ అంత్యక్రియలకు హాజరుకావాలన్నారు.

# మండల స్థాయి చెకుముకి పోటీలు



**భద్రాచలం కెరటం న్యూస్**

భద్రాచలం గవర్నమెంట్ ఉన్నత పాఠశాల నందు మండల స్థాయి చెకుముకి పోటీలు నిర్వహించడం జరిగింది ఈ పోటీలకు భద్రాచలం మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం గవర్నమెంట్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీరజ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ భద్రయ్య పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాల్య దశ నుంచి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని మరియు మూఢనమ్మకాల పట్ల ఎదిరించే అవగాహనను కలిగి ఉండాలని తెలియజేశారు. అనంతరం భద్రాచలం జన విజ్ఞాన వేదిక అధ్యక్షుడు అల్లాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ముఖ్యంగా సైన్స్ పట్ల అవగాహనను కలిగి ఉండాలని సూచించారు. అనంతరం జక్కిరెడ్డి మెడికల్స్ శ్రీనివాస్ రెడ్డి చేతులమీదున విద్యార్థులకు బహుమతులు పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ పోటీలలో గవర్నమెంట్ పాఠశాలల నుంచి ఇంగ్లీష్ మీడియం విభాగంలో జ్యోతిబాయ్ పూలే పాఠశాల మరియు గవర్నమెంట్ ఉన్నత పాఠశాల తెలుగు మీడియం విభాగంలో ప్రథమ స్థానాన్ని గెలుచుకున్నారు ప్రైవేట్ పాఠశాలల నుంచి ఇంగ్లీష్ మీడియం భాగంలో రూపా స్కూల్ మరియు తెలుగు మీడియం విభాగం నుంచి సాధన స్కూల్ ప్రథమ స్థానం సాధించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులుఈశ్వరయ్య, జట్టి పద్మ, పి సాయి నాగరాజు ,పి సతీష్ ,బాసు, చెరుకూరి స్వాతి, జ్యోతి, వీరన్న,తదితరులు పాల్గొన్నారు

# టీఎస్‌యూటీఎఫ్ చర్ల మండల నూతన కమిటీ ఎన్నిక



**చర్ల, కెరటం న్యూస్**

నూతన అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిగా కాక. రాంబాబు.ఉయిక. బాలకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. చర్లలో కాక రాంబాబు ఇంటి వద్ద జరిగిన సభలో టీఎస్‌యూటీఎఫ్‌ర్ల మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది.. ఈ సమావేశానికి టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నంది కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు బండెబోయిన మురళీమోహన్ లు హాజర్ కావడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ పోస్టులు 30 వేలు ఖాళీగా ఉన్నాయని, దీని వల్ల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని, వెంటనే ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని,అలాగే ఏజెన్సీ అలవెన్సు జీవో విడుదల చేయాలని, పాఠశాలల్లో స్కేవెంజర్స్ ను నియమించాలని, మిగతా పుస్తకాలు, బట్టలు, గ్రాంట్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు. మురళీమోహన్ మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, ఇన్కమ్ టాక్స్ స్టాండర్డ్ డిడక్షన్ 2,50,000 నుండి 8 లక్షలకు పెంచాలని, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..అలాగే 317 జీవో వల్ల ఉత్పన్నమైన సమస్య13 జిల్లాలకు స్పౌస్ బదిలీలు జరపాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన మండల కమిటీ వివరాలను తెలిపారు. అధ్యక్షులు కాక. రాంబాబు, ప్రధాన కార్యదర్శి ఉయిక. బాలకృష్ణ. ఉపాధ్యక్షులుగా బి. శంకర్, ఉపాధ్యక్షురాలుగా పి. రాధ.కోశాధికారి గా బాలకృష్ణ, కార్యదర్సులుగా.బి. పంతులు, కృష్ణవేణి, వి. రాంబాబు, హిమగిరిబాబు, ఆడిటర్ గా శ్రీనివాసరావు, మహిళ కమిటీ కన్వీనర్ గా బి. వాణీశ్రీ, సోషల్ మీడియా కన్వీనర్ గా వెంకటేశ్వర్లు, కన్వీనర్ గా రమణ, అకడమిక్ కన్వీనర్ గా యాదగిరి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి. నరసింహారావు, పద్మావతి, బి. రమాదేవి, దేవమని, పూర్ణిమ, శ్రీలక్మి, లక్మిదేవి, సుజాత, ధనలక్ష్మి, వీర్రాజు, సర్వేశ్వరరావు, లక్ష్మణ్, యడమరాజు, జలందర్, రాజారావు, తులసిరామ్ అరుణకుమారి, భాస్కర్, సుజాత, సుగుణ, భానుప్రియ, కేశవరావు, శ్యాం ప్రసాద్ లు పాల్గొన్నారు...

# సినీ హీరో కృష్ణకు భట్టి నివాళులు



**హైద్రాబాద్, కెరటం న్యూస్**

పద్మభూషణ్ అవార్డు గ్రహీత, మాజీ పార్లమెంటు సభ్యులు, సూపర్ స్టార్ సిని హిరో కృష్ణ కి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబులు ఘనంగా నివాళులు అర్పించారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని కృష్ణ నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి వెంట సినిమా హీరో కృష్ణ సోదరుడు ఆదిశేషగిరిరావు, కాంగ్రెస్ నాయకులు నూతి సత్యనారాయణ ఉన్నారు.



# వెయిట్ లిఫ్టింగ్ లో మెరిసిన గిరిజన యువ కెరటం





**ఖమ్మం : కెరటం న్యూస్**

సిద్దిపేట జిల్లాలో జరిగిన స్టేట్ లెవెల్ వెయిట్ లిఫ్టింగ్ బాయ్స్ అండ్ గర్ల్స్ జూనియర్ విభాగం లో ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం మెడల్ స్కూల్లో ఇంటర్ సెకండియర్ చదువుతున్న తల్లాడ చెందిన గిరిజన విద్యార్థి (ఎరుకల) చిలమర్తి కార్తీక్ సిల్వర్ పథకం గెలుచుకున్నారు. గెలుపొందిన విద్యార్థి తల్లి తండ్రులు చిలమర్తి జి. జ్యోతి కష్టపడుతు కూలీ పనులు చేస్తూ ఇద్దరు పిల్లలను చదివిస్తున్నారు. అదేవిధంగా గత ఏడాది ఖమ్మం లో జరిగిన పోటీలలో కూడా బ్రౌంజ్ పతకం సాధించడం విశేషం. రాష్ట్ర ప్రభుత్వం తరుపున గిరిజన విద్యార్థి కార్తీక్ కు సహాయ సహకారాలు అందజేయాలని గిరిజన సంఘాల నాయకులు తల్లాడ మండలం పెద్దలు రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించారు. తల్లాడ మండలం నారాయణపురనికి రాష్ట్ర స్థాయిలో పతకం రావటం ఎంతో సంతోషంగా ఉందని గ్రామ పెద్దలు సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో జరగబోయే కాంపిటీషన్లో కార్తీక్ అండదండగా ఉంటామని గ్రామ పెద్దలు తెలిపారు .

# గౌతమ్ స్కూల్ టీచర్ కు విద్యాసేవ పురస్కార్

## అవార్డు ప్రధానం చేస్తున్న మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య

**నేలకొండపల్లి, కెరటం న్యూస్**

మండల కేంద్రంలోని గౌతమ్ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న జి విజయలక్ష్మికి విద్యాసేవ పురస్కార్ అవార్డు దక్కింది. ఈ మేరకు గత ఆదివారం ఖమ్మంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య చేతుల మీదుగా విజయలక్ష్మికి అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు జి విజయలక్ష్మి దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ విజయలక్ష్మి గత 15 ఏళ్లుగా నేలకొండపల్లి మండల కేంద్రంలోని గౌతమ్ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తూ విద్యార్థుల ప్రతిభ సామర్థ్యాలను పెంచడంలో, వారిని ఉన్నతంగా తీర్చిదిద్దడంలో విశేషంగా కృషి చేయడం అభినందనీయమన్నారు. వారి సేవలకు గాను విద్యాసేవ పురస్కార్ అవార్డు దక్కడం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు షబ్బీర్ ఆలీ, జిల్లా నాయకులు రామారావు, పాలేరు డివిజన్ నాయకులు బచ్చులకూరి సాగర్, గౌతమ్ ఎ ా ం . ్ శ ా ల ప్రధానోపాధ్యాయులు కనపర్తి నాగేశ్వరరావు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గప్రసాద్



**కూసుమంచి, కెరటం న్యూస్**

రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని, అందుకే రైతుల కోసం, రైతుల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పోరాటం చేస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గప్రసాద్ తెలిపారు. మంగళవారం కూసుమంచి మండల కేంద్రంలోని సీనియర్ నాయకులు ఎండీ.హాఫీజుద్దీన్ నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు హాజరై మాట్లాడారు. రైతుల కోసం, రైతుల సంక్షేమం కోసం రాహుల్ గాంధీ వరంగల్ జిల్లాలో జరిగిన రైతు గర్జనలో రైతు డిక్లరేషన్ ప్రకటించారని తెలిపారు. ఆ ఢిక్లరేషన్ రైతులకు మేలు చేస్తుందన్నారు. కానీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక పథకాలను తీసుకోస్తుందని అన్నారు. రైతుల కోసం కాంగ్రెస్ విరామం లేని పోరాటం చేస్తుందన్నారు. ఇటీవలే రైతు సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ పీసీసీ, సీఎల్పీ నేతలతో పాటు కాంగ్రెస్ ముఖ్య నాయకత్వం ప్రభుత్వ సీఎస్ కు వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక ప్రభుత్వం పై ,ప్రజా సమస్యల పరిష్కారానికై కాంగ్రెస్ పార్టీ నవంబర్ 24-30,డిసెంబర్ 5.తేదీల్లో నిరసన కార్యక్రమాలను చేపట్టబోతుందని, వాటిని కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయవంతం చేయాలని కోరారు. ధరణి పోర్టల్, రుణమాఫీ, పోడుభూముల సమస్యలు, రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై నిరసన కార్యక్రమాలు. రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ ద్వారా వందలాధి మంది నిరుపేద రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పాస్ పుస్తకాల కోసం రోజుల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టు ప్రదక్షణలు చేస్తున్నారని ఆరోపించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేస్తామని ఇప్పటి వరకు ఆ ఊసేలేకుండా చేశారని అన్నారు. మరో పక్క పోడు భూముల సమస్యను పరిష్కరిస్తామని హామినిచ్చిన సీఎం కేసీఆర్, ఇప్పటి వరకు పోడు భూముల విషయం పట్టించుకోవడం లేదని, పారెస్టు అధికారులను సర్వేకు పంపించి రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. రైతాంగం చాలా సమస్యలతో సతమతమవుతున్నారని, రైతులను ఆదుకునేందుకు కాంగ్రెస్ పార్టీ వారికి అండగా ఉండాలని, వారి కోసం పోరాటం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అందుకే గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ కోసం, రైతుల కోసం పోరాట కార్యక్రమాలను చేయాలని పిలుపునిచ్చారు.

పాలేరు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలు నిత్యం అందుబాటులో ఉంటానని, కార్యకర్తలకు అండగా ఉంటానని పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు హామినిచ్చారు. అధికార పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని, వాటిని తిప్పికొడతామని అన్నారు. కార్యకర్తలను రక్షించుకునే బాధ్యత జిల్లా నాయకులుగా మాపై ఉందని, తప్పకుండా అండగా ఉంటామని, ఈగ

## కార్యకర్తలకు అండగా ఉంటాం: రాయల



కూడా వాలకుండా చూసుకునే బాధ్యత మాదేనని భరోసానిచ్చారు. రాబోయే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీదే. .పాలేరు నియోజకవర్గం లో కందాల ఉపేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై ఎన్ని కేసులు పెట్టీన భయపడేది లేదు.కాంగ్రెస్ కార్యకర్తలరా మీరు ఎవరికి భయపడలిసిన అవసరం లేదని, కేంద్ర రాష్ట్రప్రభూత్వాలు అవలంభిస్తూన ప్రజా వ్యతిరేక విధానలపై పోరాడాలని పిలుపు నిచ్చారు..ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, సీనియర్ నాయకులు ఎండీ హాఫీజుద్దీన్, పెండ్ర అంజయ్య, యడవల్లి రాంరెడ్డి, దాసరి వెంకన్న, మంకెన వాసు, పాలేరు నియోజకవర్గం సేవాదాల అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ బెల్లంకొండ శరత్ గౌడ్, నేలకొండపల్లి మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, బానోతు రాములు నాయక్, ఎస్టీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంచానాయక్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు మునుగంటి రాములు, బీసీసెల్ నాయకులు తుపాకుల వెంకన్న, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, కూసుమంచి నాయకులు వడ్తియా రవి, చిన్నం సంగయ్య, కొండా శ్రీనివాస్ రావు, ఎస్ కె.మీరా, వడ్తియా శ్రీనివాస్, నాగయ్య, చందర్, రాజునాయక్, పాపారావు, భిక్షం నాయక్, సైదానాయక్, లచ్చునాయక్, నేలకొండపల్లి మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య చిన్న నాయక్, నేలకొండపల్లి మండల బీసీ సెల్ అధ్యక్షుడ గుడిబోయిన వెంకటేశ్వర్లు, నేలకొండపల్లి మండల కాంగ్రెస్ నాయకులు చిట్యాల రమేష్ సదాసపురం ఉపసర్పంచి మేళ్లచెరువు నాగేశ్వరరావు ,రిషికేష్, గట్టి కొండల వెంకన్న, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు పగిడి కత్తుల సుదర్శన్, ధనావత సంతోష్, లంజాపెల్లి వీరబాబు వీరబాబు గట్టి కొండల విజయ్, దేవపొంగు నరేందర్, గట్టిగుండ్ల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల్లో చేపపిల్లలు వదిలిన ఎంపిపి జెడ్పీటీసీ



**ఖమ్మం కలెక్టరేట్; కెరటం న్యూస్**

దళితబంధు మిగులు యూనిట్లను వెంటనే గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో కలెక్టర్ దళితబంధు కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంజూరు యూనిట్ల వంద శాతం గ్రౌండింగ్ కు చర్యలు వేగం చేయాలన్నారు. జిల్లాలోని 5 నియోజకవర్గాలకు 483 యూనిట్లు మంజూరు కాగా, 475 యూనిట్ల గ్రౌండింగ్ పూర్తయినట్లు, 6 రవాణా యూనిట్లు, 2 డెయిరీ యూనిట్లు గ్రౌండింగ్ చేయాల్సి ఉందని అన్నారు. చింతకాని మండలంలో 3462 లబ్ధిదారులకు గాను 2648 యూనిట్లు గ్రౌండింగ్ అయ్యాయని, మిగులు యూనిట్ల గ్రౌండింగ్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. 472 డెయిరీ యూనిట్ల గ్రౌండింగ్ చేయాల్సి ఉందని, రవాణా ఆంక్షల దృష్ట్యా ఆలస్యమవుతున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని పశువులకు వ్యాక్సినేషన్ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఒక్కో గ్రామంలో శిబిరాలు ఏర్పాటుచేసి వంద శాతం వ్యాక్సినేషన్ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. యూనిట్ల గ్రౌండింగ్ ఎప్పటికప్పుడు ఆన్లైన్ అప్డేట్ పూర్తి చేయాలన్నారు. గ్రౌండింగ్ అయిన యూనిట్ల నిర్వహణ విషయమై అధికారులు పర్యవేక్షణ చేయాలని, లబ్ధిదారులకు తగు సూచనలు, సహాయ సహకారాలు అందించాలని ఆయన తెలిపారు. యూనిట్ల సమస్యలు ఉంటే పరిష్కరించాలన్నారు. ప్రత్యేక అధికారులు క్రియాశీలకంగా వుండి, గ్రౌండింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, జెడ్పి సిఇఓ అప్పారావు, ఇడి ఎస్సి కార్పొరేషన్ శ్రీనివాసరావు, జిల్లా రవాణాధికారి కిషన్ రావు, ఇంఛార్జి జిల్లా వ్యవసాయ అధికారిణి సరిత, జిల్లా ఉపాధికల్పనాధికారి శ్రీరామ్, జిల్లా పశుసంవర్ధక అధికారి డా. వేణు మనోహర్, డిఆర్డీఓ విద్యాచందన, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, జిఎం ఇండస్ట్రీస్ అజయ్ కుమార్, చింతకాని ఎంపిడివో శ్రీనివాసరావు, డిపిఎం దర్గయ్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం టీఎన్జీఓ యూనియన్ కార్యాలయాన్ని సందర్శించిన

# సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఈ సందర్భంగా కల్లూరు యూనిట్ కార్యాలయ నిర్మాణానికి స్థలం కేటాయించవలసినదిగా అలాగే సత్తుపల్లి టీ ఎన్ జీ ఓ కార్యాలయ స్థలంలో భవన నిర్మాణానికి సహకరించ వలసినదిగా కోరిన టీ ఎన్ జీ ఓ జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హాసన్ సానుకూలంగా స్పందించి ఈ నెల 29-11-22 న జిల్లా కలెక్టర్ వీ పి గౌతమ్ కల్లూరు పర్యటనలో వారి దృష్టికి తీసుకొని వచ్చి తక్షణమే రెండు తాలూకా యూనిట్ల నిర్మాణానికి అనుమతులు ఇప్పించి భవన నిర్మాణానికి సహక రిస్తానని హామీ ఇచ్చిన ఎమ్ ఎల్ ఏ సండ్ర వెంకట వీరయ్య .కృతజ్ఞతలు తెలిపిన జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హాసన్ ..ఈ ఈ సందర్భంగా. సండ్ర వెంకట వీరయ్య కి ధన్యవాదాలు తెలియ చేసిన టీ ఎన్ జీ ఓ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ నందగిరి శ్రీను, జిల్లా బాధ్యులు బుద్ధా రామకృష్ణ, పురుషోత్తం రెడ్డి తదితరులు ...





# ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాం

## ట్రైటా రాష్ట్ర అధ్యక్షులు రిషికేష్ కుమార్



**భద్రాచలం కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన గురుకులాల్లో పనిచేస్తున్న పార్ట్ టైం టీచర్స్, లెక్చరర్స్ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలంగాణ ట్రైబల్ రెసిడెన్సియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ టీచర్స్ అసోసియేషన్ (ట్రైటా) రాష్ట్ర అధ్యక్షులు పి.రిషికేష్ కుమార్ వెల్లడించారు. భద్రాచలంలో మంగళవారం జరిగిన గిరిజన గురుకులం పార్ట్ టైం టీచర్స్, లెక్చరర్స్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. దాదాపు 20 ఏళ్ల నుంచి పనిచేస్తున్న గురుకులం పార్ట్ టైం టీచర్స్, లెక్చరర్స్ ను గుర్తించి వారికి ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన కోరారు. తమ యూనియన్ తరపున వారికి సంపూర్ణ మద్దతు తెలిపి వారికి అన్ని రకాలుగా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైటా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం దేవదాసు, రీజినల్ వైస్ ప్రెసిడెంట్ వై.గామయ్య,నాన్ టీచింగ్ స్టాఫ్ జిల్లా అధ్యక్షులు కొట్టెం. నరేందర్, భద్రాచలం గిరిజన గురుకుల పార్ట్ టైం టీచర్స్, లెక్చరర్స్ తదితరులు పాల్గొన్నారు





## రైతు సంక్షేమమే

# కాంగ్రెస్ లక్ష్యం

## కూసుమంచి కాంగ్రెస్ సమావేశంలో పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాయల

**కూసుమంచి, నవంబర్ 22, కెరటం న్యూస్**

రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని, అందుకే రైతుల కోసం, రైతుల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పోరాటం చేస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గప్రసాద్ తెలిపారు. మంగళవారం కూసుమంచి మండల కేంద్రంలోని సీనియర్ నాయకులు ఎండీ.హాఫీజుద్దీన్ నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు హాజరై మాట్లాడారు. రైతుల కోసం, రైతుల సంక్షేమం కోసం రాహుల్ గాంధీ వరంగల్ జిల్లాలో జరిగిన రైతు గర్జనలో రైతు డిక్లరేషన్ ప్రకటించారని తెలిపారు. ఆ ఢిక్లరేషన్ రైతులకు మేలు చేస్తుందన్నారు. కానీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక పథకాలను తీసుకోస్తుందని అన్నారు. రైతుల కోసం కాంగ్రెస్ విరామం లేని పోరాటం చేస్తుందన్నారు. ఇటీవలే రైతు సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ పీసీసీ, సీఎల్పీ నేతలతో పాటు కాంగ్రెస్ ముఖ్య నాయకత్వం ప్రభుత్వ సీఎస్ కు వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక ప్రభుత్వం పై ,ప్రజా సమస్యల పరిష్కారానికై కాంగ్రెస్ పార్టీ నవంబర్ 24-30,డిసెంబర్ 5.తేదీల్లో నిరసన కార్యక్రమాలను చేపట్టబోతుందని, వాటిని కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయవంతం చేయాలని కోరారు. ధరణి పోర్టల్,రుణమాఫీ,పోడుభూముల సమస్యలు,రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై నిరసన కార్యక్రమాలు. రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ ద్వారా వందలాధి మంది నిరుపేద రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పాస్ పుస్తకాల కోసం రోజుల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టు ప్రదక్షణలు చేస్తున్నారని ఆరోపించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేస్తామని ఇప్పటి వరకు ఆ ఊసేలేకుండా చేశారని అన్నారు. మరో పక్క పోడు భూముల సమస్యను పరిష్కరిస్తామని హామినిచ్చిన సీఎం కేసీఆర్, ఇప్పటి వరకు పోడు భూముల విషయం పట్టించుకోవడం లేదని, ఫారెస్టు అధికారులను సర్వేకు పంపించి రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. రైతాంగం చాలా సమస్యలతో సతమతమవుతున్నారని, రైతులను ఆదుకునేందుకు కాంగ్రెస్ పార్టీ వారికి అండగా ఉండాలని, వారి కోసం పోరాటం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అందుకే గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ కోసం, రైతుల కోసం పోరాట కార్యక్రమాలను చేయాలని పిలుపునిచ్చారు.

### కార్యకర్తలకు అండగా ఉంటాం: రాయల

పాలేరు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలు నిత్యం అందుబాటులో ఉంటానని, కార్యకర్తలకు అండగా ఉంటానని పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు హామినిచ్చారు. అధికార పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని, వాటిని తిప్పికొడతామని అన్నారు. కార్యకర్తలను రక్షించుకునే బాధ్యత జిల్లా నాయకులుగా మాపై ఉందని, తప్పకుండా అండగా ఉంటామని, ఈగ కూడా వాలకుండా చూసుకునే బాధ్యత మాదేనని భరోసానిచ్చారు. రాబోయే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీదే. .పాలేరు నియోజకవర్గం లో కందాల ఉపేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై ఎన్ని కేసులు పెట్టీన భయపడేది లేదు.కాంగ్రెస్ కార్యకర్తలరా మీరు ఎవరికి భయపడలిసిన అవసరం లేదని, కేంద్ర రాష్ట్రప్రభూత్వాలు అవలంభిస్తూన ప్రజా వ్యతిరేక విధానలపై పోరాడాలని పిలుపు నిచ్చారు..ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, సీనియర్ నాయకులు ఎండీ హాఫీజుద్దీన్, పెండ్ర అంజయ్య, యడవల్లి రాంరెడ్డి, దాసరి వెంకన్న, మంకెన వాసు, పాలేరు నియోజకవర్గం సేవాదాల అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ బెల్లంకొండ్ర శరత్ గౌడ్, నేలకొండపల్లి మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, బానోతు రాములు నాయక్, ఎస్టీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంచానాయక్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు మునుగంటి రాములు, బీసీసెల్ నాయకులు తుపాకుల వెంకన్న, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, కూసుమంచి నాయకులు వడ్తియా రవి, చిన్నం సంగయ్య, కొండా శ్రీనివాస్ రావు, ఎస్ కె.మీరా, వడ్తియా శ్రీనివాస్, నాగయ్య,చందర్, రాజునాయక్, పాపారావు, భిక్షం నాయక్, సైదానాయక్, లచ్చునాయక్, నేలకొండపల్లి మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య చిన్న నాయక్, నేలకొండపల్లి మండల బీసీ సెల్ అధ్యక్షుడ గుడిబోయిన వెంకటేశ్వర్లు, నేలకొండపల్లి మండల కాంగ్రెస్ నాయకులు చిట్యాల రమేష్ సదాసపురం ఉపసర్పంచి మేళ్లచెరువు నాగేశ్వరరావు ,రిషికేష్, గట్టి కొండల వెంకన్న, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు పగిడి కత్తుల సుదర్శన్, ధనావత సంతోష్, లంజాపెల్లి వీరబాబు వీరబాబు గట్టి కొండల విజయ్, దేవపొంగు నరేందర్, గట్టిగుండ్ల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంపాక్ట్ కార్యక్రమానికి రండి సార్

## జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్‌కు మిత్రా ఫౌండేషన్ ఆహ్వానం



**ఖమ్మం, నవంబర్ 22, కెరటం న్యూస్**

24-11-22 నుంచి భక్తరామదాసు కళాక్షేత్రం లో జరుగ బొవు ఇంపాక్ట్ కార్యక్రమానికి రావాలని జిల్లా కలెక్టర్ వీపి గౌతమ్‌ను మిత్రా ఫౌండేషన్ ఛైర్మెన్ కురువెళ్ళ ప్రవీణ్, టీఎన్జీఓ జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హాసన్, ట్రెసా జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి తదితరులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మిత్రా ఫౌండేషన్ బాధ్యులు పాలవరపు శ్రీనివాస్, చెరుకూరి యుగందర్, చలువాది సురేష్ ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.









## సీఎం కేసీఆర్ అండతో ములుగు జిల్లా

# సమగ్రాభివృద్ధికి కృషిచేస్తా

## ములుగు జడ్పీ సమావేశంలో ఎమ్మెల్సీ తాతా మధు సూదన్

**ములుగు, నవంబర్ 22, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలోనే ములుగు జిల్లా అంటే సీఎం కెసిఆర్‌కి ఏంతో ప్రత్యేకమనీ, సీఎం కెసిఆర్ చొరవతోనే ములుగు ప్రత్యేకించి జిల్లాగా ఏర్పడిందని, సీఎం సహకారంతో జిల్లా సమగ్రాభివృద్ధికి కృషిచేస్తానని శావశాసనమండలి సభ్యులు, ఖమ్మం జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ తెలిపారు. కేసీఆర్ సహకారంతో మునుగు జిల్లా పరిషత్ అభివృద్ధి కొరకు తన వంతు సహాయ సహకారాలు పూర్తి స్థాయిలో అందిస్తానని, ప్రజా ప్రతినిధులకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటానని ఎమ్మెల్సీ తెలిపారు. మంగళవారం ములుగు జిల్లా పరిషత్ సర్వసభ్య సాధారణ సమావేశంలో తొలిసారిగా పాల్గొన్న ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఈ సందర్భంగా జడ్పీ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రజాప్రతినిధులు తమ దృష్టికి తెచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కార మార్గం చూపే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. జిల్లా పరిషత్ పరిధిలోని విద్య, వైద్యం, ఆరోగ్యం మరియు విద్యుత్, మిషన్ భగీరథ, కళ్యాణ లక్ష్మి- షాదీ ముబారక్, పథకాల అమలు తీరు క్షేత్రస్థాయి పరిస్థితుల గురించి అధికారులతో చర్చించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మహత్తరమైన ఆలోచనతో తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రతి పథకం ప్రతి



లబ్ధిదారుడికి పూర్తి స్థాయిలో అందే విధంగా అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. టివి పేషెంట్లకు వైద్యారోగ్య శాఖ అధికారులు ఏర్పాటు చేసిన పౌష్టికాహార పదార్థాలను ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ జిల్లా కలెక్టర్‌తో కలిసి పంపిణీ చేశారు.

### ఎమ్మెల్సీ తాతా మధుకు ఘన స్వాగతం

తొలిసారిగా మునుగు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌కు జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్, ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌తో పాటు ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదిత్య కృష్ణ, జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌ను ప్రజాప్రతినిధులు ఎంపీటీసీలు, జడ్పిటిసిలు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌ని ఘనంగా సత్కరించారు.

### గుట్టమ్మ దేవాలయంలో పూజలు

ములుగు జిల్లా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సాధన సమావేశానికి హాజరయ్యేందుకు ఎమ్మెల్సీ హెూదాలో తొలిసారిగా ములుగు విచ్చేసిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌కు ఘన స్వాగతం పలికారు. అంతరం నాయకులతో కలిసి గట్టమ్మ దేవాలయంలో ఆయన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌కు గట్టమ్మ దేవాలయం వద్ద టిఆర్ఎస్ పార్టీ నాయకులు జిల్లా పరిషత్ చైర్మన్ జగదీశ్వర్ కుసుమ, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

## ఎఫ్ఆర్వో మృతికి

# ఎమ్మెల్సీ సంతాపం

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాసరావు పై గుత్తి కోయల దాడిలో ఖమ్మం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన శ్రీనివాసరావు మృతి పట్ల ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామం ఎర్రబొడులో ప్లాంటేషన్ మొక్కలను నరుకుతుండగా అడ్డుకున్న ఫారెస్ట్ రేంజర్ అధికారి శ్రీనివాసరావు పై గుత్తికోయలు(వలస ఆదివాసులు) కత్తులతో దాడి చెయ్యగా తీవ్రంగా గాయపడ్డ రేంజర్ శ్రీనివాసరావు ఖమ్మంలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం బాధాకరమన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. శ్రీనివాస రావు ఆత్మకు శాంతి కలగాలని, ఆయన కుంటుబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుకున్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన శ్రీనివాసరావు కుటుంబానికి ప్రభుత్వం రూ.50 లక్షలు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఇంటి స్థలం ప్రకటించిందన్నారు. శ్రీనివాసరావు కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఎమ్మెల్సీ అన్నారు.






